APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 సంచిక : 35 గుంటూరు, బుధవారం 15- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-

## నేషనల్ హ్యూమన్ రైట్స్ నంద్యాల జిల్లా యూత్ సెల్ చైర్మన్ గా బి మహేష్ ఎంపిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్ బనగానపల్లె** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ యూత్ విభాగం నంద్యాల జిల్లా చైర్మన్ గా అవుకు మండలం మంగపేట గ్రామానికి చెందిన బుడ్డ మహేష్ గారు ఎంపికయ్యారని నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ లీగల్ అడ్వైజర్ కమిటీ లీగల్ సెల్ నేషనల్ చైర్మన్ మహమ్మద్ బాబావాలి గారు స్థానిక బనగానపల్లె పట్టణంలోని ఎన్ హెచ్ఆర్పిసి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసినట్టు మంగళవారం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను భారతదేశ పౌరులకు అవగాహన కల్పించాలని యువత మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వాటిని నిషేదించే విధంగా అందరికీ అవగాహన కల్పించాలని వాలి వివాహాలను కూడా అరికట్టే దిశగా సంస్థలో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని తెలిపారు

## జిల్లా పరిషత్తు వేలంపాటలను రద్దు చేయాలి .



**గ్రీవెన్స్ జడ్పిటిసి గాదె వెంకటరెడ్డ (క్రైమ్ కౌంటర్)** (నాయక్ )(బెల్లంకొండ) బెల్లంకొండ మండల కేంద్రంలో తెలుగుదేశం పా ర్టీ నాయకుడు పిఎస్కే మస్తాన్ షరీఫ్ ప్రభుత్వ పోరంబోకు భూమిని అక్రమంగా ఆక్రమించుకొని దానిలో అక్రమ కట్టడాలు నిర్మించడంతోపాటు వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ భూములను కాపాడాలంటూ ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలను తొలగించి సామాన్య ప్రజలకు ఇళ్ల పట్టాలు అందజేయాలని కోరుతూ సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బెల్లంకొండ మండల వైస్ కన్వీనర్ పాకాల పాటి షేక్ మౌలాలి జడ్పిటిసి సభ్యులు గాదె వెంకటరెడ్డి మండల కో ఆప్షన్ నెంబర్ కావూరు షేక్ దరియా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డి పర్తి చినబాబు రావు మైనార్టీ సెల్ అధ్యక్షులు గుర్రాల షేక్ బడా బచ్చా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య రామాంజనేయులు నాయక్ మండల తదితరులు అందజేశారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ బనగానపల్లె నియోజకవర్గ యూత్ సెల్ చైర్మన్ గా సి శివరామరాజు ఎంపిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్ బనగానపల్లె** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ యూత్ విభాగం బనగానపల్లె నియోజక వర్గ చైర్మన్ గా బనగానపల్లె మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన చెందిన సి శివరామరాజు గారు ఎంపికయ్యారని నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ లీగల్ అడ్వైజర్ కమిటీ లీగల్ సెల్ నేషనల్ చైర్మన్ మహమ్మద్ బాబావాలి గారు స్థానిక బనగానపల్లె పట్టణంలోని ఎన్ హెచ్ఆర్పిసి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారని మంగళవారం ఎన్ హెచ్ఆర్పిసి బీసీ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ జి చంద్ర పెద్దన్న అధికారికంగా తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను భారతదేశ పౌరులకు అవగాహన కల్పించాలని యువత మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వాటిని నిషేదించే విధంగా అందరికీ అవగాహన కల్పించాలని వాలి వివాహాలను కూడా అరికట్టే దిశగా సంస్థలో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని తెలిపారు

## నరసరావుపేటలో మెప్మా ఆధ్వర్యంలో తాత్కాలిక షాపుల నిర్మాణానికి స్థలాల పరిశీలన

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, అక్టోబర్ 14, 2025:**



**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** ఏపీ లో పట్టణ పేదల పేదరిక నిర్మూలనకు కీలక పాత్ర పోషిస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పవర్టీ ఇన్ మ్యూనిసిపల్ ఏరియాస్ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (గ్రూపులు) ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తాత్కాలిక షాపుల నిర్మాణానికి మంగళవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2007లో స్థాపించబడిన ఈ సంస్థ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో (అర్బీలు) స్వయం స్థిరమైన సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం మరియు సంరక్షించడం ద్వారా పట్టణ పేదల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహిస్తోంది.

పట్టణంలోని ఆరు ముఖ్య ప్రాంతాలను – ముఖ్యంగా రహదారి రోడ్ మార్జిన్‌లు, వాణిజ్య కేంద్రాల సమీపంలో ఉన్న ప్రదేశాలు – పరిశీలించిన ఈ బృందం, వ్యాపారానికి అనువున్న ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణానికి అనుకూలతను అంచనా వేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణం, మెప్మా సభ్యులకు అప్పందుకోవడం నరసరావుపేట మున్సిపాలిటీ బాధ్యతగా ఉందని, ఇక్కడ మెప్మా ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ వెండింగ్ యూనిట్ల వంటి తాత్కాలిక షాపులను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇలాంటి మోడ్యులర్ వెండింగ్ మార్కెట్లకు రూ. 26.10 కోట్లు కేటాయించబడినట్టు తెలిపారు. 580 షాపులకు సంబంధించిన ప్రాజెక్టులు గ్రూపుల బ్యాంకు రుణాలు, మెప్మా మద్దతు మరియు మున్సిపల్ నిధుల ద్వారా అమలు చేస్తున్నారని తెలిపారు..

ఈ తాత్కాలిక షాపుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 2.74 లక్షల గ్రూపులకు చెందిన 22.62 లక్ష మంది మహిళలు తమ ఉత్పత్తులను – హస్తకళలు, ఆహార పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తులు వంటివి – మార్కెటింగ్ చేసుకోవచ్చని అన్నారు., ఇది మెప్మా కార్యక్రమాల్లో భాగంగా 123 అర్బీల్లో అమలవుతోందని తెలిపారు. "మెప్మా ద్వారా ఏర్పాటు చేసే ఈ తాత్కాలిక షాపులు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తాయని అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆరు ప్రాంతాల్లో ఈ స్థలాలు ఎంపిక చేసిన తర్వాత, రోడ్ మార్జిన్‌లలో ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించి, మెప్మా సభ్యులకు అప్పందుకుంటామన్నారు. ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ యూనిట్లతో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసి, గ్రూపులు తమ ప్రొడక్టులను విక్రయించుకోవడానికి అవకాశం కల్పిస్తామున్నారు. ఇది మా నియోజకవర్గంలోని గ్రూపుల మహిళల ఆర్థిక ఎదుగుదలకు కీలకమైనదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22.62 లక్ష మంది మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా సగటున రూ. 5,000 నుంచి రూ. 15,000 వరకు అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు" అని ఎమ్మెల్యే అన్నారు.

మెప్మా కార్యక్రమాలు డెయ్-నల్మ్ (డెవలప్మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్రన్ ఇన్ అర్బన్ ఏరియాస్) కింద రాష్ట్రంలో పట్టణ మహిళల సాధికారతకు ముఖ్యమైనవి. ఇటీవల మెప్మా, ఓఎన్‌డీసీ, మైస్టోర్, హోమ్‌ట్రయాంగిల్ వంటి ఈ-కామర్స్ భాగస్వాములతో ఎమ్‌ఓయూలు కుదుర్చుకుని గ్రూపుల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తోంది. అలాగే, రాపిడో వంటి ఆప్‌లతో భాగస్వామ్యం ద్వారా 1,000 మంది మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు కల్పించారు. ఈ వంటి మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు గ్రూపుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, పట్టణాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు త్వరలోనే ఏడు నగరాల్లో ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావుపేట పట్టణంలోని గ్రూపులు తమ ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతో ఆర్థికంగా బలపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, స్థానిక గ్రూపు ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## నందిగాం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా పేద మధ్య తరగతి వారి కుటుంబాలకు 15 వేల రూపాయలవరకు ఆదాయం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపు మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల నాయకులు ప్రతి ఇంటికి 15 వేల రూపాయలు సేవింగ్స్ ఆదాయం వస్తుందన్నారు ఆరోగ్యవంతమైన జీవితం కోసం సూపర్ సేవింగ్స్ ద్వారా పెద్ద ఊరట లభిస్తుంది అన్నారు మరియు ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ పరికరాలుపై 10% జీఎస్టీ తగ్గుదలపై అవగాహన కల్పించారు జిల్లా కార్యనిర్వా కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు క్లస్టర్ ఇంచార్జి ఎడ్లపల్లి బుచ్చిబాబు యూనిట్ కో కన్వీనర్ పాలెపు వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్లు శ్రీనివాసరావు కో కన్వీనర్ బుర్రి కిరణ్ నెల్లూరు వెంకటయ్య పాటిబండ్ల వెంకటేశ్వర్లు మండల సేవకు కోట చంటి ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది మల్లికార్జునరావు, ఈడుపుగంటి నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు

## పాణ్యం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

కర్నూలులో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయడంలో ఉమ్మడి జిల్లాకు చెందిన టీడీపీ నేతలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు అక్కడి ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కీలక నేతలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు సమీప నియోజకవర్గాల నుంచి జన సమీకరణ ఏర్పాట్లలో నిమగ్నమై పనిచేస్తున్నారు. అలాగే కర్నూలు సభ కోసం జిల్లా నుంచి 160 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. అదేవిధంగా శ్రీశైలం మల్లన్న దర్శనానికి మోదీ వస్తున్న నేపథ్యంలో పెద్దదోర్నాల నుంచి ఘాట్ రోడ్డులో పోలీసు ఆంక్షలు కొనసాగుతున్నాయి.

ఒంగోలు, అక్టోబరు 14 ప్రధాని మోదీ కర్నూలు జిల్లా పర్యటన ఏర్పాట్లలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. జీఎస్టీలో సంస్కరణలు తెచ్చి అనేక రకాల వస్తువులపై పన్నులు తగ్గించిన అనంతరం దేశవ్యాప్తంగా సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో పెద్దఎత్తున సభలు నిర్వహించి

2లో



# ఉపాధి హామీ పథకం ద్వారా పేద ప్రజలకు ఉపాధి కల్పించండి బాపిరాజు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ప్రయోజన పథకం ద్వారా పేద ప్రజలకు ఉపాధి కల్పించండి.
ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధి పాటిబండ్ల బాపిరాజు. అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు పని కల్పించే బాధ్యత మెట్లు తీసుకోవాలని గ్రామ అభివృద్ధి కొరకు అందరూ సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి బుజ్జిబాబు యూనిట్ కో కన్వీనర్ వెంకటేశ్వర్లు అచ్చంపేట మండల డీలర్ల అధ్యక్షుడు తొట్టెంపూడి శివకృష్ణ మండల సేవక్ కోట చంటి ఎన్ఆర్ఈజీఎస్ శేషారావు ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్ మెట్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు.!!



పెద్దవడుగూరు అక్టోబర్ 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్: పెద్దవడుగూరు నమీపంలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం. ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ. 2కోట్లతో నిర్మించిన ఆలయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులుమూలవిరాట్ను పూలతో అలంకరించి కుంకుమార్చన పలు పూజలు చేపట్టగా వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. అనంతరం అన్నదాని కార్యక్రమం నిర్వహించారు,

# ఏపీని టెక్ హబ్ గా మార్చేందుకు గూగుల్‌తో ఒప్పందం కొమ్మాలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** చంద్రబాబు లోకేష్ కృషి ప్రశంసనీయం – కొమ్మాలపాటి
పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం విలేకరుల సమావేశం లో తెలిపారు
ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ..
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో కుదుర్చుకున్న ఎం.ఓ.యూ రాష్ట్ర సాంకేతిక అభివృద్ధిలో కొత్త మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న దూరదృష్టి వల్లే ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు అడుగులు వేస్తున్నాయని అన్నారు. గూగుల్ భాగస్వామ్యం వల్ల రాష్ట్ర యువతకు ఐటీ రంగంలో వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయని తెలిపారు.
విశాఖ, అమరావతి, తిరుపతి, కర్నూలు వంటి నగరాలు ఐటీ హబ్బులుగా మారేందుకు ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు.
ప్రపంచస్థాయి టెక్నాలజీ శిక్షణ కేంద్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటీ రంగాల్లో శిక్షణా అవకాశాలు ఏర్పడనున్నాయని వివరించారు.
గూగుల్‌తో కుదిరిన ఈ ఒప్పందం రాష్ట్రాన్ని ‘డిజిటల్ ఆంధ్రప్రదేశ్’ వైపు తీసుకువెళ్తోందని అన్నారు.
చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించే దిశగా దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అభిప్రాయపడ్డారు.
లోకేష్ సాంకేతిక దృష్టి, యువతపై నమ్మకం ఈ ఒప్పందానికి పునాది అయిందని చెప్పారు.
రాష్ట్రానికి పెట్టుబడులు, నైపుణ్యాలు, పరిశోధన అవకాశాలు లభించనున్నాయని వివరించారు.
గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకం ఉంచడం కూటమి ప్రభుత్వ పాలనకు చంద్రబాబు పనితీరుకు నిదర్శనం అని అన్నారు.
యువతకు గ్లోబల్ స్థాయి పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.
ఈ ఒప్పందం ద్వారా ప్రతి గ్రామానికి డిజిటల్ సదుపాయాలు విస్తరించనున్నాయని తెలిపారు.
రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికతే బలమని, ఆ దిశగా ఐటి మంత్రి లోకేష్ దృఢంగా కృషి చేస్తున్నారని అన్నారు.
ఆంధ్రప్రదేశ్ టెక్ హబ్‌గా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.
యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని శ్రీధర్ పిలుపునిచ్చారు.

# దేశాయిపేట జెడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు శక్తి బృందం అవగాహన కార్యక్రమం

## మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన – వేటపాలెం పీఎస్ఐ జగ్జీవన్‌రావు







**వేటపాలెం:క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం**బాపట్ల జిల్లా ఎస్‌పి బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ గారి ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం మంగళవారం వేటపాలెం మండలం దేశాయిపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది.
ఈ కార్యక్రమాన్ని వేటపాలెం పీఎస్ఐ కె. జగ్జీవన్‌రావు, శక్తి బృందం కానిస్టేబుల్ కె. సుబ్బారావు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎస్ఐ శక్తి యాప్ గురించి వివరిస్తూ, అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణలో కూడా శక్తి యాప్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.
అలాగే విద్యార్థులకు “గుడ్ టచ్ – బ్యాడ్ టచ్” అంశంపై అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల వాడకం వల్ల వ్యక్తి మరియు సమాజం ఎదుర్కొనే దుష్పరిణామాలను వివరించారు. విద్యార్థులు, ముఖ్యంగా ఆడపిల్లలు ఎవరైనా ఇబ్బంది పెట్టినప్పుడు వెంటనే ఉపాధ్యాయులకు లేదా ప్రధానోపాధ్యాయురాలికి తెలియజేయాలని సూచించారు.
సైబర్ నేరాల గురించి మాట్లాడిన ఆయన, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వచ్చే ఫేక్ వార్తలను నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు 100, 112, 1098, 1930, 1972 నంబర్లకు కాల్ చేస్తే తక్షణ రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో శక్తి బృందం ఏఎస్ఐ శివకుమారి, సునీత, ధనలక్ష్మి, కానిస్టేబుల్ కె. సుబ్బారావు, ప్రధానోపాధ్యాయురాలు డి. విజయలక్ష్మి, పీఈటీ ఎస్. శివయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్ల ఐఏఎస్ అధ్యక్షతన జిల్లా మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు
సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...
జిల్లా వ్యాప్తంగా గుర్తించిన గంజాయి హాట్‌స్పాట్ లపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసినట్లు,మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల్లో ఉన్న అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు..
పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మించి ఉన్న భవనాలు,ఖాళీగా వదిలివేసిన భవనాలలో కార్యకలాపాలపై నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు..
ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదై,ఎక్కువ మొత్తంలో గంజాయి సరఫరా చేస్తూ లేదా అమ్ముతూ దొరికిన వారి ఆస్తులు జప్తు చేస్తామన్నారు..
మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు స్కూళ్ల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యా సంస్థలలో ఈగిల్ క్లబ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు..
డీ–అడిక్షన్ సెంటర్లు, పునరావాస సహాయం కోసం అవుట్‌రీచ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు..
ఏరియా హాస్పిటల్ నందు ఉన్న డీ–అడిక్షన్ సెంటర్, కొత్తగా ఏర్పాటైన డీ–అడిక్షన్ సెంటర్ నందు అవసరమైన సిబ్బందిని నియమించాలని జిల్లా డిఎంహెచ్వో రవి ని కోరారు
మాత జ్ఞానమ్మ డీ–అడిక్షన్ సెంటర్ ను సైకియాట్రిస్ట్ నెలకు రెండు సార్లు విజిట్ చేయాలన్నారు..
మాదక ద్రవ్య దుర్వినియోగ నిర్మూలన లో బాధ్యతాయుతమైన అన్ని శాఖల సమన్వయంతో చురుకుగా పాల్గొనాలన్నారు.
మాదక ద్రవ్యాల పై అవగాహన ఇంటర్ – డిపార్ట్‌మెంటల్ సహకారంతో వీలైనన్ని ఎక్కువ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరియు ప్రజలలో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చైతన్యం కలిగించాలని తెలిపారు..
ఈ సమావేశంలో కలెక్టర్,ఎస్పీతో పాటు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ ,జిల్లా డి సి హెచ్ ఎస్ జి.పి.ఎస్ రాజు , ఏ.జి.అండ్ ఏం.సి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమాదికారి ఏం. ఉమాదేవి ,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, ఎస్.వి.నాగేశ్వర రావు నాయక్ , డి సి జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి ఏ.పి గోపిరెడ్డి , జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సునీత , ఎస్బిఐ సీఐ పి.శరత్ బాబు , ఈగల్ సెల్ ఎస్సై శామ్యూల్ రాజీవ్ పాల్గొన్నారు

---

ప్రజలకు సంస్కరణల ఫలితాలు వివరించాలని కేంద్రం నిర్ణ యించిన విషయం విదితమే. ఆ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడి ప్రభుత్వం విస్తృతంగా అవగా హన కార్యక్రమాలు చేపట్టింది. అదే సమయంలో దేశంలో ఈ అంశంపై ప్రధాని మోదీ పాల్గొనే తొలిసభను రాష్ట్రంలో ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సంకల్పించారు. అందుకు వేదికగా కర్నూలును ఎంపిక చేశారు. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం కర్నూలు నగర సమీపంలో ఈ సభ జరగనుంది. లక్షలాది మంది ప్రజలు హాజరయ్యేలా చూడటంతో పాటు సభా ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేస్తు న్నారు. అందుకు సంబంధించి ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు నేతలకు అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. దీంతో రెండు రోజులుగా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి గొట్టిపాటి రవికుమార్. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు అక్కడే మకాం వేసి పనిచేస్తున్నారు. నియోజకవర్గాల్లో పర్యటనలు తొలి రోజున సభాప్రాంగణంలో ఏర్పాట్లు, ముఖ్యనేతలు, అధికారులతో జరిగిన సమీక్షల్లో పాల్గొన్న జిల్లాకు చెందిన నేతలు మంగళవారం జనసమీకరణ చర్యలలో భాగంగా పలు నియోజక వర్గాల్లో పర్యటించారు, పాణ్యం నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో జరి గిన సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. డోన్ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పరిశీలకు డిగా పాల్గొన్నారు. కోడుమూరు నియోజకవర్గ టీడీపీ సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ప్రధాని సభకు జనసమీకరణపై అక్కడి పార్టీశ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అధిష్ఠానం సూచనలకు అనుగు ణంగా స్థానికంగా ప్రజలను కదిలించే అంశంపై అక్కడి నాయకులతో చర్చించారు. పలువురు రాష్ట్ర మంత్రులు, కీలక నేతలతో కలిసి ప్రధాని సభ జరిగే ప్రాంగణంలో ఏర్పాట్ల పర్యవేక్షణలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్రం సర్వముఖాభివృద్ధి దిశగా పయనిస్తుంది.



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల** పల్నాడు జిల్లా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిలి.మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.
ఏడాది పాటు శ్రమించి, నేషనల్ పాలసీలో మార్పులు చేసి మరి 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే గూగుల్ క్లౌడ్ ను సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం ఆషామాషి విషయం కాదన్నారు.
హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడంతో అక్కడ సాంకేతిక అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో,అలానే గూగుల్ క్లౌడ్ ఏపీకి రావడం భవిష్యత్తులో అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనున్నదని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు.

# చంద్రబాబు స్వాగతం పలికిన తెనాలి, గల్లా,



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఢిల్లీ పర్యటన ముగించుకుని ఉండవల్లి నివాసానికి చేరుకున్న హ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికారు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ , గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి , ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత

# కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్రానికి పెట్టుబడులు గంగారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు బెల్లంకొండ మండల బీసీ సెల్ తెదేపా అధ్యక్షులు గుంజా గంగారావు . రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి మరిచి అప్పులు మిగిల్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు కూటమీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ,సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం అందిస్తూ ప్రజల మెప్పు పొందుతుందని చెప్పారు మరోసారి రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని గంగారావు పిలుపునిచ్చారు

# నేరాల నియంత్రణే ధ్యేయంగా కార్డెన్ మరియు సెర్చ్ ఆపరేషన్లు డిఎస్పి మేదరమెట్ల హనుమంతురావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నేరాల నియంత్రణే ధ్యేయంగా కార్డెన్ మరియు సెర్చ్ ఆపరేషన్లు చేపట్టటం జరుగుతుందని సత్తనపల్లి డిఎస్పి మెదరమెట్ల హనుమంతరావు మంగళవారం అన్నారు ఈ సందర్భంగా
పల్నాడు జిల్లా ఎస్పీ
ఆదేశాల మేరకు రాజుపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కోట నెమలిపురి గ్రామం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు
ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.
ఈ తనిఖీ లలో గ్రామంలో సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు,1 ఆటో,2 గడ్డ పలుగులు స్వాధీన పరుచుకున్నారు
ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇళ్లను తనిఖీలు నిర్వహించారు
గ్రామంలో నాటు సారా, గుట్కా,గంజాయి నియంత్రణ కోసం అనుమానితుల/పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాల లో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు.
అక్రమ మద్యం,గంజాయి జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.
పాత కేసుల్లో నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో
సత్తెనపల్లి రూరల్ సీఐ పి.కిరణ్ , సత్తెనపల్లి టౌన్ సిఐ ఎన్.నాగ మల్లేశ్వర రావు , పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండల సీఐ పోలూరి శ్రీనివాసరావు, ఇంకా ఏడుగురు ఎస్సైలు 64 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎండిఓ రాజేష్ బాబు చొరవతో తీరిన ప్రయాణికుల కష్టాలు!







**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం** వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో కాలువ దగ్గర ఉన్న బస్టాప్ నందు కొంతమంది వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకుంటూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఎండిఓ రాజేష్ కు ఫిర్యాదు అందిన నేపథ్యంలో మంగళవారం ఆయన ఆదేశాల మేరకు సెక్రెటరీ చక్రవర్తి సంఘటనా స్థలాన్ని చేరుకొని వ్యాపారస్తులతో మాట్లాడి అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని నిర్ణయంతో ఖాళీ చేయించినట్లు ఆయన చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాన్ని కూడా ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చక్రవర్తి తెలియజేశారు. ఎండిఓ రాజేష్ బాబు ఆదేశాలను పాటించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు ఎండిఓ రాజేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెదకూరపాడు మండల నాయకులు ఆధ్వర్యంలో జిఎస్టిపై అవగాహన :






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** జిఎస్టి పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు మండలం నాయకులు . అర్తిమల్ల రమేష్, ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని సత్యనారాయణ, మక్కెన సాగర్, హంద్ర ప్రసాద్, గల్లా శివ నాగరాజు, మేదరమెట్ల సౌమితి చౌదరి, సరిపూడి గోపి, బ్రహ్మారెడ్డి, సుందర రామి రెడ్డి, జంగాల ప్రసాద్, మల్లెల నరసయ్య, యన్నం శ్రీనివాస్ రెడ్డి, ఏటుకూరి అరవింద బాబు, ముంతాజ్ తదితరులు, మంగళవారం పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు, అబ్బరాజుపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# డివైడర్లతో పెరిగిన ట్రాఫిక్ ఇబ్బందులు

గుంతకల్లు, అక్టోబరు 14 కొండనాలిక్క మందే స్తే ఉన్న నాలుక ఊడిందన్నట్టుగా ఉంది గుంతకల్లు మున్సిపల్ అధికారుల తీరు. సాధారణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్లపై డివైడర్లను ఏర్పాటుచేస్తారు. కానీ గుంతకల్లు పట్టణంలో అనవసరమైన చోట.. ఇరుకుగా ఉన్న రహదారిలో డివైడ ర్లు ఏర్పాటు చేశారు. వీటి కారణంగా తరచుగా ట్రాఫిక్ జాం అవుతోంది. పట్టణంలోని టంగుటూరు కాంప్లెక్స్‌కు సమీపంలోని రోడ్ సర్కిల్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకూ గతంలో డివైడర్లు ఉండేవి కావు. గతనెలలో ఈ ప్రదేశంలో మున్సిపల్ అధికారులు దాదాపు 150 మీటర్ల మేర టూవేగా మార్చి డివైడర్లను ఏర్పాటుచేశారు. అప్పటి నుంచీ ఈ రోడ్డుపై తరచుగా ట్రాఫిక్ జాం అవుతోంది. ట్రాఫిక్ నియంత్రణ కోసం వేసిన డివైడర్ల కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు అసహనాన్ని వ్యక్తంచేస్తున్నారు. అత్యవసరంగా వెళ్లాల్సిన అంబులెన్స, ఫైరింజన ఈ ట్రాఫిక్ జాంలో ఉండిపోతున్నాయి. అంతేకాకుండా భారీ వర్షం కురిసినప్పుడు నీటి ప్రవాహానికి ఆ డివైడర్లు రోడ్డు పై అడ్డదిడ్డంగా జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు వాటిని మరలా యథాస్థానానికి చేర్చేవరకూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. అవసరంలేని చోట డివైడర్లను ఏర్పాటుచేయడం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వర్షం కారణంగా ఇబ్బంది సమస్య ఏర్పడిన చోట కొన్ని డివైడర్లను తొలగించామని, డివైడర్ల విషయంగా పరిస్థితిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామని మున్సిపల్ ఇంజనీరు ఇంతియాజ్ వివరణ ఇచ్చారు.

# సినిమా



## అక్కినేని అఖిల్ మిస్ అయ్యాడు.. నాని బ్లాక్ బస్టర్ కొట్టాడు.

సినిమా ఇండస్ట్రీలో అక్కినేని వారసత్వాన్ని కొనసాగిస్తూ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అఖిల్. మనంలో ఓ స్పెషల్ రోల్ లో నటించినప్పటికీ హలో సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. సినిమా నిరాశపర్చినప్పటికీ డ్యాన్స్ లు, ఫైట్స్ తో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత చేసిన మిస్టర్ మజ్ను కూడా కమర్షియల్ గా వర్కవుట్ అవ్వలేదు. అయితే బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ తో ఓ మోస్తరు హిట్ అందుకున్నాడు అఖిల్. కానీ భారీ అంచనాల మధ్య రిలీజైన ఏజెంట్ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫెయిల్ అయ్యింది. 2023లో ఈ సినిమా రిలీజ్ కాగా ఇప్పటివరకు అఖిల్ నుంచి మరో మూవీ రాలేదు. ప్రస్తుతం లెనిన్ అనే ఓ సినిమాలో నటిస్తున్నాడీ అక్కినేని అందగాడు. ఈ సినిమాతోనైనా అయ్యగారు హిట్ కొట్టాలని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు. కకాగా సినిమా కథల విషయంలో కూడా అక్కినేని అఖిల్ కొన్ని తప్పటడుగులు వేస్తున్నాడని సినిమా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే గతంలో తన దాకా వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ సినిమాలను అఖిల్ అనవసరంగా వదులుకున్నాడట. ఆ సినిమాలను చేసిన ఇతర హీరోలు చేసి బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు. స్టార్ హీరోలుగా క్రేజ్ అందుకున్నారు.అఖిల్ వదులుకున్న సినిమాల్లో ఒకటి నాని హీరోగా వచ్చిన దసరా సినిమా కాగా. ఈ కథ మొదట అఖిల్ దగ్గరికే వచ్చిందట. అయితే వివిధ కారణాలతో అక్కినేని హీరో దసరా సినిమాను వదులుకున్నాడట. కట్ చేస్తే ఈ సినిమాతోనే నాని బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ మూవీ ఏకంగా వంద కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది.ఇక అఖిల్ మిస్ చేసుకున్న మరో సినిమా క. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ మూవీ కూడా మొదట అక్కనేని హీరో దగ్గరికే వచ్చిందట. కానీ పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదట. కట్ చేస్తే.. ఈ సినిమా కూడా 50 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. కిరణ్ అబ్బవరం కు బ్లాక్ బస్టర్ ఇచ్చింది. ఒక వేళ అఖిల్ ఈ రెండు సినిమాలు చేసి ఉంటే అతని కెరీర్ ఫుల్ స్పీడ్ లో ఉండేదేమోనని పిస్తుంది.

ఇక లెనిన్ సినిమా విషయానికి వస్తే.. ఇందులో మొదట హీరోయిన్ గా శ్రీలీలను తీసుకున్నారు. అయితే ఇప్పుడామె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను కథానాయికగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఈ ఒక్క మ్యాజిక్ జ్యూస్ తాగితే చాలు.. కీళ్ల నొప్పుల నుంచి నోటి దుర్వాసన వరకు అన్నింటికి చెక్..!

నేటి ఆధునిక జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం కష్టమే. అయితే ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలంటే కూరగాయలు, పండ్ల వినియోగాన్ని పెంచడం చాలా ముఖ్యం. అలాంటి ఆరోగ్యకరమైన వాటిలో బీట్‌రూట్ రసం ఒకటి. తాగడానికి రుచికరంగా ఉండే ఈ జ్యూస్‌కు ఎన్నో వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. బీట్‌రూట్ తినడానికి వెనుకాడే వారు కూడా ఈ జ్యూస్‌ను సులభంగా తయారు చేసుకుని, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.బీట్‌రూట్ జ్యూస్ యొక్క అద్భుత ప్రయోజనాలు బీట్‌రూట్ రసం వివిధ రకాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా ఈ జ్యూస్ వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ చూడండి:

రక్తపోటు నియంత్రణ: గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు ఉన్న మహిళలకు బీట్‌రూట్ రసం చాలా సహాయపడుతుంది. రోజుకు రెండుసార్లు 100 మి.లీ రసం తీసుకోవడం వల్ల తల్లికి, బిడ్డకు మంచి ఆరోగ్యం లభిస్తుంది.గుండె %-% రక్త ప్రసరణ: ఈ రసం రక్త ప్రసరణ, సరఫరాకు అత్యంత మంచిది. వారం పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. క్రీడాకారులు కూడా దీనిని తీసుకోవడం ఉత్తమం.

కాలేయ శుద్ధి: బీట్‌రూట్ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయం ఓవర్‌లోడ్ అయినప్పుడు శరీరం లేదా నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి వారు ఒక నెల పాటు ఈ రసాన్ని తాగడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కీళ్ల నొప్పుల ఉపశమనం: ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పులతో బాధపడేవారు వారం పాటు క్రమం తప్పకుండా ఈ రసం తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.

జీర్ణక్రియ సమస్యలు: దీర్ఘకాలంగా మలబద్ధకం లేదా అజీర్ణంతో బాధపడుతున్న వారికి బీట్‌రూట్ రసం చాలా మంచిది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుండి బయటపడవచ్చు.

రక్తహీనత, చర్మ కాంతి: బీట్‌రూట్ రసం రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ కాంతి కూడా పెరుగుతుంది.

రోగనిరోధక శక్తి : ఇందులో విటమిన్ సి, జింక్, ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.

బీట్‌రూట్ జ్యూస్ ఎలా తయారు చేయాలి..?

ముందుగా బీట్‌రూట్ తొక్క తీసి శుభ్రంగా కడగాలి.

దానికి క్యారెట్ లేదా నారింజ వంటి ఇతర పండ్లను జోడించండి.

మీకు కావాలంటే కొంచెం తేనె కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బి రసం తయారు చేసుకోండి.

తరచుగా తాగాలనుకుంటే, మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, మీ దైనందిన ఆహారంలో ఈ శక్తివంతమైన బీట్‌రూట్ రసాన్ని చేర్చుకోవడం చాలా మంచిది.



## అమ్మ బాబోయ్.. గుడ్డు అంత డేంజరా

గుడ్లు అంటే శక్తికి, పోషకాలకు కేరాఫ్ అడ్రస్ అని అంటారు. చౌకగా లభించడం, శరీర బలాన్ని పెంచడం వంటి కారణాల వల్ల చాలా మంది ప్రతిరోజూ గుడ్లు తింటారు. అటు డాక్టర్లు సైతం రోజూ గుడ్డు తినమని చెబుతారు. అయితే గుడ్లు తినే వారికి షాకింగ్ కలిగించే వార్త ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. నెట్‌వర్క్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం గుడ్డు వినియోగంపై సంచలన విషయాన్ని వెల్లడించింది. దీంతో చాలా మందిలో ఆందోళన మొదలైంది.

కొత్త అధ్యయనంలో ఏముంది..?

నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులు 29,615 మందిపై అధ్యయనం చేశారు. ఈ నివేదిక ప్రకారం.. ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల గుండె జబ్బులు, మరణ ప్రమాదం పెరుగుతుందని పరిశోధకులు తెలిపారు. ప్రతిరోజూ సగం గుడ్డు తినడం వల్ల 17.5 ఏళ్ల కాలంలో గుండె జబ్బుల ప్రమాదం 6 శాతం, మరణ ప్రమాదం 8 శాతం పెరుగుతుందని తేలింది. గుడ్లలోని కొలెస్ట్రాల్ దీనికి ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు.

ఒక గుడ్డులో ఎంత కొలెస్ట్రాల్..?

పరిశోధనలో భాగంగా పాల్గొన్న వ్యక్తులు ఎన్ని గుడ్లు తిన్నారు.. ఎలాంటి ఆహారం తీసుకున్నారు.. ఎంత వ్యాయామం చేశారు.. వంటి వివరాలను సేకరించారు. వారి ఆహారాన్ని 17.5 ఏళ్లు పర్యవేక్షించిన తర్వాత ఈ ఫలితాలు వచ్చాయి. ఒక గుడ్డులో సుమారుగా 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుందని వెల్లడైంది. ఆహారం ద్వారా తీసుకునే ప్రతి 300 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ వల్ల గుండె జబ్బుల ప్రమాదం 17 శాతం, మరణ ప్రమాదం 18 శాతం పెరుగుతుందని నివేదిక స్పష్టం చేసింది. గుడ్లలోని ఈ కొలెస్ట్రాల్ శరీరానికి హానికరం అని, అందుకే ఈ వ్యక్తులలో గుండె జబ్బుల ప్రమాదం పెరిగిందని పరిశోధకులు తెలిపారు.

నిపుణులు ఏమంటున్నారు..?

గుడ్లు నిజంగా మంచి శక్తి వనరు అయినప్పటికీ తాజా అధ్యయనం గుడ్లలోని కొలెస్ట్రాల్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల ప్రతిరోజూ గుడ్లు తినేవారు దాని పరిమాణాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించబడింది. అలాగే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కేవలం గుడ్లనే కాకుండా మొత్తం ఆహారం, తీసుకునే వ్యాయామం వంటి ఇతర జీవనశైలి అంశాలపై కూడా శ్రద్ధ వహించడం ముఖ్యమని నిపుణులు తెలియజేశారు.

## 4 రోజుల మ్యాచ్‌లు ఆడుతుంటే, వన్డేలు ఆడలేనా..?: సెలెక్టర్లను ఏకిపారేసిన టీమిండియా పేసర్

భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ, ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు తనను ఎంపిక చేయకపోవడంపై బీసీసీఐ సెలెక్టర్లపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తన ఫిట్‌నెస్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, తాను రంజీ ట్రోఫీలో నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడటానికి సిద్ధంగా ఉన్నప్పుడు, 50 ఓవర్ల వన్డే మ్యాచ్‌లు ఆడటంలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశాడు.గాయాలతో సతమతమవుతున్న షమీ, 2023 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత భారత జట్టుకు దూరమయ్యాడు. చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుకుని, జాతీయ క్రికెట్ అకాడమీ లో పునరావాసం పొందాడు. ఇటీవలే దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, ఆస్ట్రేలియాతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌లకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ అతడిని పరిగణనలోకి తీసుకోలేదు.

బెంగాల్ తరపున ఉత్తరాఖండ్‌తో జరగనున్న రంజీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌కు ముందు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, షమీ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. "సెలెక్షన్ నా చేతుల్లో లేదు. ఒకవేళ నాలో ఫిట్‌నెస్ సమస్య ఉంటే, నేను ఇక్కడ బెంగాల్ తరపున ఆడేందుకు సిద్ధంగా ఉండేవాడిని కాదు," అని అన్నాడు. "ఈ విషయంపై నేను మాట్లాడి వివాదం సృష్టించదలుచుకోలేదు. కానీ, నేను నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడగలిగినప్పుడు, 50 ఓవర్ల క్రికెట్ కూడా ఆడగలను," అని తన సామర్థ్యంపై నమ్మకాన్ని వ్యక్తం చేశాడు.తన ఫిట్‌నెస్ గురించి సెలెక్టర్లకు నివేదికలు ఇవ్వడం తన బాధ్యత కాదని షమీ తేల్చి చెప్పాడు. "నా ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ ఇవ్వడం నా బాధ్యత కాదు. నా పని ఎన్‌సీఏకి వెళ్లి, సిద్ధమై, మ్యాచ్‌లు ఆడటమే. వారికి ఎవరు అప్‌డేట్ ఇస్తున్నారు, ఎవరు ఇవ్వడం లేదు అనేది వారి విషయం," అని ఘాటుగా వ్యాఖ్యానించాడు.

చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, షమీ ఫిట్‌నెస్‌పై తమకు ఎలాంటి సమాచారం లేదని గతంలో పేర్కొనడం గమనార్హం. అయితే, షమీ దేశవాళీ క్రికెట్‌లో తన ప్రదర్శన ద్వారానే సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

జట్టు ఎంపిక తన చేతుల్లో లేకపోయినా, దేశం కోసం అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి




తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని షమీ తెలిపాడు. "దేశం కోసం అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేయాలి. దేశం గెలవడం ముఖ్యం. మనమందరం సంతోషంగా ఉండాలి," అని అన్నాడు.

గాయం నుంచి కోలుకున్న తర్వాత బలమైన పునరాగమనం చేయాలని తాను భావిస్తున్నానని, సెలెక్టర్లు ఎప్పుడు పిలిచినా తాను సిద్ధంగా ఉంటానని షమీ స్పష్టం చేశాడు. రంజీ ట్రోఫీలో తన ప్రదర్శన ద్వారా సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి, తిరిగి భారత జట్టులో చోటు దక్కించుకోవాలని షమీ పట్టుదలగా ఉన్నాడు.

## టీమిండియాతో సిరీస్‌కు ముందే ఆసీస్‌కు బిగ్ షాక్.

ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జోష్ ఇంగ్లిస్ భారత్‌తో జరిగే తొలి వన్డేలో ఆడరు. క్రికెట్ ఆస్ట్రేలియా తొలి మ్యాచ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లను ఉపసంహరించుకుంది. వారి స్థానంలో ఎడమచేతి వాటం స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్, వికెట్ కీపర్ జోష్ ఫిలిప్‌లను జట్టులోకి తీసుకున్నారు. జంపా తండ్రి కాబోతున్నాడు. జంపా రెండోసారి తండ్రి కాబోతున్నాడని నివేదించింది. అందుకే ఆయన పితృత్వ సెలవు తీసుకున్నారు. జంపా భార్య హ్యారియెట్ పామర్ 2022లో ఒక కొడుకుకు జన్మనిచ్చింది. ఆమె తల్లి కావడం ఇది రెండోసారి. 2021లో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. తన బిడ్డ పుట్టే వరకు నార్తర్న్ న్యూ సౌత్ వేల్స్‌లోని తన ఇంట్లోనే ఉండాలని కోరుకుంటున్నట్లు జాంపా కి చెప్పాడు. అయితే, మిగిలిన రెండు వన్డేలకు జంపా తిరిగి రావచ్చు. ఎడమచేతి వాటం స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్ మొదటి వన్డేలో అతని స్థానంలో ఆడతాడు. అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకుంటే, మూడేళ్ల తర్వాత స్వదేశంలో అతనికి ఇది మొదటి వన్డే అవుతుంది. గాయం కారణంగా ఇంగ్లిస్ ఔట్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోష్ ఇంగ్లిస్ గాయం కారణంగా మొదటి రెండు వన్డేలు ఆడలేడు. అతను హామ్ స్ట్రింగ్ స్ట్రెయిన్‌తో బాధపడుతున్నాడు. అతని స్థానంలో జోష్ ఫిలిప్ వికెట్ కీపర్‌గా కనిపిస్తాడు. రెగ్యులర్ వికెట్ కీపర్ అలెక్స్ కారీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడుతున్నందున మొదటి వన్డేలో పాల్గొనడం లేదు. కారీ రెండవ వన్డేలో తిరిగి వస్తాడు. అక్టోబర్ 25న జరిగే మూడో వన్డేకు ఇంగ్లిస్ తిరిగి వస్తాడని %జూా% ఆస్ట్రేలియా ఆశిస్తోంది. అతను జట్టుకు మొదటి ఎంపిక వికెట్ కీపర్, కారీ బ్యాకప్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్నాడు. గాయం కారణంగా సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన 20 సిరీస్‌కు కూడా ఇంగ్లిస్ దూరమయ్యాడు. కుడిచేతి వాటం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జోష్ ఫిలిప్ నాలుగు సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియా తరపున వన్డేలు ఆడనున్నాడు . అతను చివరిసారిగా 2021లో వెస్టిండీస్‌పై వన్డే ఆడాడు. అదే సిరీస్‌లో వన్డేల్లో కూడా అరంగేట్రం చేశాడు. అతను జట్టు తరపున 12 టీ20లు ఆడాడు. కానీ అతని చివరి మ్యాచ్ 2023లో జరిగింది. అతను రెండేళ్ల తర్వాత ఆస్ట్రేలియా తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడనున్నాడు.

మిగిలిన రెండు వన్డేలు అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేలు, ఐదు టీ20 ఐల సిరీస్ ఆడతాయి. మూడు వన్డేలు అక్టోబర్ 19, 23, 25 తేదీలలో పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. టీ20 ఐలు అక్టోబర్ 29, నవంబర్ 8 మధ్య ఐదు వేర్వేరు వేదికలలో జరుగుతాయి.

ఆస్ట్రేలియా జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, కూపర్ కొన్నోలీ, కామెరాన్ గ్రీన్, జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్.

చివరి 2 వన్డేలకు: జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కారీ (వికెట్ కీపర్), ఆడమ్ జంపా.

మొదటి వన్డే కోసం: జోష్ ఫిలిప్ (కీపర్), మాథ్యూ కుహ్నెమాన్.

Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganana colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.